విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 17 ఆగస్టు 2025 8 పేజీలు



... భక్తుల భాగస్వామ్యంతో ...

గోవులను రక్షించుకుందాం - సంస్కృతిని కాపాడుకుందాం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : మన వేదాలు, పురాణాల్లో పేర్కొన్న విధంగా సకల దేవతాస్వరూపాలైన గోవులను భక్తుల భాగస్వామ్యంతో రక్షించుకోవడం ద్వారా భారతీయ హైందవ సంస్కృతిని కాపాడుకుందామని టిటిడి ఈవో శ్రీ జె.శ్యామల రావు ఉద్ఘాటించారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో శనివారం గోకులాష్టమి సందర్బంగా గో పూజ మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా టిటిడి ఈవో మాట్లాడుతూ భారతీయ హైందవ సంప్రదాయంలో గోవులకు విశేషమైన స్థానం ఉందన్నారు. శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో మొత్తం 2,789 గోవులు

2లో

శాంతియుత రాజ్య స్థాపనే...

సీపీఐ లక్ష్యం

- దేశ సౌభాగ్యం కోసం యువ కమ్యూనిస్టులు కృషిచేయాలి
- కార్పొరేట్, మతోన్మాద శక్తుల నుంచి దేశానికి విముక్తి కావాలి
- ప్రజాస్వామ్యం, లౌకికవాద రక్షణ కోసం బలంగా నిలబడాలి
- విపత్తులు, పార్టీ వ్యతిరేక శక్తుల నుంచి రక్షణ కవచంగా జనసేవ దళ్
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు
- తిరుపతిలో జనసేవ దళ్ రెండు రోజుల శిక్షణ శిబిరం ప్రారంభం

శాంతియుత రాజ్య స్థాపన కోసం సీపీఐ నాయకత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. తిరుపతి బైరాగిపట్టెడలోని సీపీఐ కార్యాలయంలో శనివారం 'జనసేవ దళ్' రెండు రోజుల శిక్షణ శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ కమ్యూనిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశ సౌభాగ్యం కోసం అందరూ కలిసి పాటుపడాలని సూచించారు. సీపీఐ ఆధ్వర్యంలో ఏర్పాటైన 'జనసేవ దళ్' విపత్తులు, పార్టీపై వ్యతిరేక శక్తుల నుంచి రక్షణ కవచంలా నిలుస్తుందని, ఈ దిశగా యువతకు శిక్షణ ఇస్తున్నామని వివరించారు.

వార్త మెయిన్ పేజీలో

సిపిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - చిత్తూరు : ఒంగోలులో ఈనెల 20వ తేదీ నుంచి జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం కావాలని కాంక్షిస్తూ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శిలు జి జనార్ధన్ కే.శివారెడ్డిలు పోస్టర్లు విడుదల చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏర్పాటు నుండి నేటి వరకు ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు ఒంగోలు జిల్లాలో ఆగస్టు 20 నుండి 25 వరకు జరుగుతున్నది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై, చిత్తూరు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అన్ని నియోజకవర్గాల అభివృద్ధికై కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు అలంబి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని పోరాటాలకు వేదిక కానున్న మహాసభలు జయ ప్రదం కోసం చిత్తూరు జిల్లా సిపిఐ ఆధ్వర్యంలో చిత్తూరు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పోస్టర్లు విడుదల కార్యక్ర మాన్ని చేపట్టారు 23వ తేదీన ఒంగోలు జిల్లాలో జరగనున్న బహిరంగ సభకు చిత్తూరు జిల్లా నుండి సిపిఐ కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా,జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారా యణ, సిపిఐ రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కే.రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర సమితి సిపిఐ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత ఎమ్మెల్యే కూనం సాంబశివ రావుతో పాటు జాతీయ,రాష్ట్ర సిపిఐ నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సిపిఐ నాయకులు వి. సి.గోపీనాథ్, కే. మణి, దాసరి చంద్ర, ఏ. సత్యమూర్తి, కే. విజయ గౌరీ, కే. రమాదేవి, ఎం.విజయ కుమార్, బి.కుమారి,ఏ. జమీలాభి, కే. మునిరత్నం నాయుడు, పి.రఘు , హెచ్ బాలాజీ రావు, యస్. దేవయాని తదితరులు పాల్గొన్నారు.

- తిరుమలకు పోటెత్తిన భక్తులు
- శ్రీవాణి ట్రస్ట్ టోకెన్ దర్శనానికి భారీగా పెరిగిన డిమాండ్

కొండంతా జనం

2లో

2లో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో శనివారం గోకులాష్టమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆల యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.గోగర్భం డ్యామ్ చెంత గల ఉద్యాన వనంలో కాళీయ మర్ధనుడు అయిన శ్రీకృష్ణునికి ఉదయం పంచాభిషేకాలు చేశారు.

తిరుమలలో ఘనంగా గోకులాష్టమి వేడుకలు

గోవులను రక్షించుకుందాం

(మొదటి పేజీ తరువాయి) ఉన్నాయని, అందులో 1827 ఆవులు, 962 ఎద్దులు, 7 ఏనుగులు , 5 గుర్రాలు-5 ఉన్నట్లు తెలిపారు. ప్రతిరోజు తిరుమల, తిరుపతి, తిరుచానూరు గోశాలల్లో, అలిపిరి వద్ద గల సప్త గో ప్రదక్షిణ మందిరంలో "గోపూజ" నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి రోజు తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో పూజా కైంకర్యాల నిమిత్తం దేశవాళీ గోవుల పాలు, పెరుగు, వెన్న, నెయ్యిని గోశాల నుండి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు దైవ కార్యక్రమాలకే కాకుండా టీటీడీ పరిధిలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లలో వేచి ఉండే భక్తులకు, చంటి బిడ్డలకు, వృద్ధులకు, అన్నప్రసాద వితరణ కేంద్రాలు, క్యాంటీన్లు, విద్యా సంస్థలు, ఆసుపత్రులకు ప్రత్యేకంగా పాలను సరఫరా చేస్తున్నట్లు తెలియజేశారు."పిండ మార్పిడి విధానము ద్వారా మేలు రకమైన దేశవాళీ గోజాతిని అభివృద్ధి చేసేందుకు టీటీడీ శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయంతో చేసుకున్నామన్నారు. ఇప్పటి వరకు పిండ మార్పిడి విధానంలో 47 మేలు రకమైన "సాహివాల్" జాతి దూడలు జన్మించినట్లు తెలిపారు. ఉత్తమమైన దేశవాళీ గోజాతి పరిరక్షణలో భాగంగా, ఇప్పటివరకు 539 దేశవాళీ గోవులను దాతల సహకారంతో తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణ శాలకు తీసుకుని రావడం జరిగిందన్నారు. ప్రస్తుతం మరో 500 ల దేశవాళీ గిర్, కాంక్రేజ్, థార్పార్కర్, రెడ్ సింధీ తదితర ఆవులను దాతల సహకారంతో ఎస్వీ గోశాలకు తీసుకురానున్నట్లు చెప్పారు. టీటీడీ దేశవ్యాప్తంగా 195 ఆలయాలకు ఉచితంగా ఆవు, దూడలను అందించినట్లు తెలిపారు. అదేవిధంగా టీటీడీ అనుబంధ ఆలయాలలో "గుడికో గోమాత" పథకం ద్వారా గోశాల నుండి అందించిన గోమాతలకు భక్తులు నిత్యం "గోపూజ " నిర్వహిస్తున్నారన్నారు.గోశాలలో రూ.12.25 కోట్లతో "ఎస్వీ పశుదాణా తయారీ కేంద్రం" ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఇందులో గోశాలలలో ఉన్న దేశవాళీ గోవుల ఆరోగ్య పరిరక్షణ, అధిక పాల ఉత్పత్తికి అవసరమైన, నాణ్యమైన మేలుర కపు "సమతుల్య పశుదాణా"ను ఉత్పత్తి చేసి, సరఫరా చేయడం జరుగుతో ందన్నారు. ముందు గా టిటిడి ఈవో గజరాజులకు పండ్లు అందించిన అనంతరం వేణుగో పాల స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడినుంచి గో మందిరానికి చేరుకుని, గోవు, దూడకు శాస్త్రబద్ధంగా పూజలు నిర్వహించి పూల దండలు వేసి, నూతన వస్త్రాలు సమర్పించారు. దాణా, మేత తినిపించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తనల ఆలాపన, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, కోలాటాలు నిర్వహించారు. సాయంత్రం 6.30 నుండి 8.30 గంటల వరకు హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులు హరికథా పారాయణం చేయనున్నారు. గోశాల సంచాలకులు శ్రీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు, సివి అండ్ ఎస్ వో శ్రీ మురళీకృష్ణ, టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ శ్రీ సి.దివాకర్ రెడ్డి ఇతర అధికార ప్రముఖులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గోకులాష్టమి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి) అనంతరం అక్కడ ఉట్లోత్సం నిర్వహించారు. ఆ తరువాత ప్రసాద వితరణ జరిగింది. ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి వద్ద రాత్రి 8 నుండి 10 గంటల నడుమ శ్రీ ఉగ్ర శ్రీనివాసమూర్తి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతంగా తిరుమంజనం, ద్వాదశ ఆరాధన నిర్వహిస్తారు. అనంతరం ప్రబంధ శాత్తుమొర, గోకులాష్టమి ఆస్థానం ఘనంగా చేపడతారు.కాగా, ఆదివారం తిరుమలలో సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల మధ్య అత్యంత వైభవంగా ఉట్లోత్సవం నిర్వహిస్తారు. శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో ఊరేగుతూ ఈ ఉట్లోత్సవాన్ని తిలకిస్తారు.ఈ కారణంగా ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

గూడూరులో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని రాజా వీధిలో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు చిన్ని కృష్ణునికి అభిషేకం ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. గూడూరు లోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణుల వారికి విశేష అలంకరణ ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పట్టణ పురవీధుల్లో సాగిన శ్రీకృష్ణ పాండవుల వేషధారణ రథం ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది .మార్గ మధ్యలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ రథం ఎక్కి ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం వద్ద భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించి అన్నప్రసాదాలు స్వీకరించారు.అదేవిధంగా గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో ఉన్న శ్రీకృష్ణ గీతా మందిరంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు .పలు రకాల పుష్పాలతో మందిరాన్ని అందంగా అలంకరించారు . స్వామివారికి అభిషేకం విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు

కొండంతా జనం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల కొండంత భక్తులతో నిండిపోయి వైకుంఠ క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్మెంట్లు నిండి గోగర్భం డ్యాం వరకు క్యూ లైన్ లో భక్తులు వేచి ఉన్నారు టోకెన్ లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 24 గంటల నుండి 30 గంటలు సమయం పడుతుంది. పెరిగిన రద్దీకి అనుగుణంగా టిటిడి చర్యలు తీసుకుంటుంది. ఈ సమయంలోనే భక్తులు అన్నమయ్య భవన్ ముందు నిరసనకు దిగారు. టికెట్ విషయాల్లో గందరగోళం పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు భక్తులకి సర్ది చెప్పారు. శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్ల విషయాల్లో గందరగోళం నెలకొంది. తాజాగా శ్రీవాణి దర్శనంలో టీటీడీ ప్రయోగాత్మకంగా మార్పులను ప్రారంభించింది. అదనపు ఈ ఓ కార్యాలయం నుంచి అన్నమయ్య భవనం ఎదుట కొత్తగా ఏర్పాటు చేసిన శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్టు కేంద్రం వద్ద సమస్యలు ఎదురవుతున్నాయి. శ్రీవాణి దాతలకు సాయంత్రం నాలుగున్నర గంటలకు స్వామివారి దర్శనాన్ని టిటిడి కల్పిస్తున్నారు. కాగా శ్రీవాణి దాతలకు ఏ రోజుకు ఆ రోజున ఉదయం 10:30 గంటలకు టికెట్లు విక్రయాలు చేస్తున్నారు. అయితే శ్రీవాణి టిక్కెట్లకు ఆదరణ ఎక్కువగా ఉండటంతో ముందు రోజు రాత్రి నుంచి భక్తులు బారులు తీరుతున్నారు. టికెట్ల కోసం ఏర్పడుతున్న రద్దీ దృష్ట్యా ఎప్పటికప్పుడు అధికారులు వేకువ జామున టికెట్లు విక్రయాలు చేస్తున్నారు. శుక్రవారం రాత్రి భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో విజిలెన్స్ సిబ్బందిని చొచ్చుకొని భక్తులు క్యూ లైన్ లోకి వెళ్లారు టికెట్లు దొరక్క పోవడంతో కొందరు భక్తులు అన్నమయ్య భవనం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. వెంటనే అక్కడికి చేరుకున్న విజిలెన్స్ అధికారులు సర్ది చెప్పి భక్తులను వెనకకు పంపించారు. గతంలో శ్రీవాణి టికెట్టుపై దర్శనానికి మూడు రోజుల సమయం పట్టేది. దీంతో ఏ రోజు టికెట్ తీసుకున్న భక్తులకు ఆ రోజే దర్శనానికి వీలుగా టిటిడి మార్పులు చేసింది. దీనిని ఆగస్టు ఒకటి నుండి ప్రారంభించింది. ఉదయం ఆఫ్ లైన్లో శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్ పొందిన భక్తులు అదే రోజు సాయంత్రం నాలుగున్నర గంటలకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్:1 వద్ద రిపోర్టు చేయాల్సి ఉంటుంది. భక్తుల రద్దీ కి అనుగుణంగా తిరుమలలో ఉదయం 10 గంటల నుంచి మొదటి వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యతగా 800 టికెట్లు రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తున్నారు. ఆన్ లైన్ లో మరో 500 టికెట్లు జారీ చేస్తున్నారు.

రూ.లక్ష రూపాయలు విలువ చేసే వైద్య పరికరాలు వితరణ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : కోగిలి జయరామిరెడ్డి సేవా సంస్థ కోటపోలూరు వారు సూళ్లూరుపేటలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేసే పరికరాలు ఆక్సిజన్ కాన్సెంట్రేట్ ,బిపి స్టాండ్ మిషన్, శతస్కోప్ ,మాన్యువల్ బీపీ మిషన్, ఆటోమేటిక్ బీపీ మిషన్ ఐ వి కెనాల్ ఆరోగ్య పరికరాల విలువ లక్ష రూపాయలు విలువచేసే ఆరోగ్య పరికరాలు డాక్టర్లకు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ సయ్యద్ ఖాదర్ బాషా మాట్లాడుతూ నిరుపేదలకు వైద్యం చేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రికి ఇలాంటి సంస్థల ద్వారా వైద్య పరికరాలు ఉపయోగపడతాయని ఇందుకు కోగిలి జయ రామి రెడ్డి సేవా సంస్థ చైర్మన్ సురేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ద్రాక్షాయని, హెడ్ నర్స్ లక్ష్మీ కుమారి , కోగిలి జయ రామిరెడ్డి సేవా సంస్థ చైర్మన్ కోగిలి సురేష్ రెడ్డి సంస్థ సభ్యులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, నారపరెడ్డి ఉదయ్ కుమార్ ,జెట్టి పవన్ కుమార్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం చిగురువాడ పంచాయతీ కొత్తూరు గ్రామంలోని రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామి వారి ఆలయంలో శనివారం జన్మాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి.ఉదయం ఉత్సవమూర్తులకు వెన్న, అటుకులు,నెయ్యి, పంచామృతం వంటి నైవేద్యాలు సమర్పించి, పాలు, పెరుగు, తేనె, గంధం, కుంకుమ వంటి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్త్రీలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన ఘనంగా జరిపారు.కృష్ణుని అనుగ్రహం కోసం సువాసనభరిత పుష్పాలతో,మంగళ వాద్య నాదాల మధ్య భక్తులు పూలమాలలు సమర్పించారు.మధ్యాహ్నం రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామివారిని పీఠంపై అధిష్టింపజేసి శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి దివ్య కళ్యాణం గ్రామంలో ఆనందోత్సాహ వాతావరణాన్ని నెలకొల్పింది. సాయంత్రం గ్రామ యువకులు సాంప్రదాయబద్ధంగా ఉట్లోత్సవం ను ఘనంగా నిర్వహించారు.చిన్నారులు, యువతులు ఉత్సాహంగా పాల్గొని కృష్ణుని బాల్యలీలలను స్మరించుకున్నారు.ఈ క్రమంలో గ్రామమంతా పండుగ వాతావరణం అలరించింది.తదనంతరం రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి, భక్తులు కీర్తనలు చేస్తూ గ్రామ వీధులలో ఊరేగింపును నిర్వహించారు .మేళా తాళ వాద్యాలు,హారతుల మధ్య భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని ఆనందభరితులయ్యారు. మధ్యాహ్నం భక్తులందరికీ అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో వార్తాల వెంకట్రామయ్య యాదవ్, వార్తాల శ్రీనివాసులు యాదవ్, వార్తాల శివ యాదవ్, వార్తాల భాస్కర్ యాదవ్, వార్తాల నాగరాజు యాదవ్,వార్తాల బాల యాదవ్,వార్తాల మురళి యాదవ్,ఎద్దల భాస్కర్ యాదవ్,మల్లేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిటిడి స్థానిక ఆలయాల్లో శాస్త్రోక్తంగా గోకులాష్టమి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుచానూరులో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా వున్న శ్రీకృష్ణ స్వామివారి ఆలయంలో గోకులాష్టమి సందర్భంగా ఉదయం శ్రీ కృష్ణస్వామివారి మూలవర్లకు అభిషేకం, మధ్యాహ్నం స్నపన తిరుమంజనం నిర్వహించారు.అనంతరం రాత్రి 7 గంటలకు స్వామివారు పెద్దశేష వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. తరువాత గోపూజ, గోకులాష్టమి ఆస్థానం జరిగింది.అదేవిధంగా ఆగష్టు 17న ఉట్లోత్సవంను పురస్కరించుకొని మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు స్వామి వారికి స్నపన తిరుమంజనం, తరువాత ఊంజల్‌సేవ జరుగనుంది. సాయంత్రం 6.15 నుండి రాత్రి 7.30 గంటల వరకు ఉట్లోత్సవం, ఆస్థానం నిర్వహిస్తారు.శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో గోకులాష్టమి సందర్భంగా సాయంత్రం 4.30 గంటలకు శ్రీ కృష్ణ స్వామివారికి అభిషేకం, పురాణ పఠణం, ఆస్థానం నిర్వహించారు.నారాయణవనంలో నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, పంచాంగ శ్రవణం, శుద్ధి జరిగింది. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ కృష్ణ స్వామివారికి అభిషేకం, అనంతరం గోకులాష్టమి ఆస్థానం, నివేదన నిర్వహించారు.ఆగష్టు 17వ తేదీ ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 9 గంటలకు శ్రీ కృష్ణస్వామివారి వీధి ఉత్సవం, సాయంత్రం 5 గంటలకు ఉట్లోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. కార్వేటినగరంలోకార్వేటి నగరంలోని శ్రీ రుక్మిణి, శ్రీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, ప్రత్యేక అభిషేకం, ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. తరువాత సాయంత్రం ఆస్థానం నిర్వహించారు.ఆగష్టు 17వ తేదీన ఉట్లోత్సవం సందర్భంగా ఉదయం సుప్రభాతం, తోమల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఉత్సవర్లకు సమర్పణ, సాయంత్రం గోపూజ, ఉట్లోత్సవం , రాత్రి తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.అదేవిధంగా తిరుపతి, ఒంటిమిట్టలలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయాల్లో గోకులాష్టమి ఆస్థానం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ రెండు రోజుల్లో టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హరికథలు, భజనలు, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

21న డి.ఆర్.డబ్ల్యులో జాబ్ మేళా

విశాలాంధ్ర - గూడూరు : ఈనెల 21న గూడూరు పట్టణంలోని డి.ఆర్.డబ్ల్యూ కలశాల నందు మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ చేతుల మీదుగా జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ముందంజలో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పనిచేస్తున్నారన్నారు.స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంతో మందికి స్కిల్స్ నేర్పించి ఉపాధి కల్పిస్తున్నారన్నారు.అధికారంలోకి రాగానే నారాలోకేష్‌బాబు యువతకు 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తానని మాటిచ్చారన్నారు.అందులో భాగంగానే ప్రతి నెల ఏపీ ఎస్.ఎస్.డి.సి ద్వారా జాబ్ మేళా నిర్వహించి యువతకు అవకాశం కల్పిస్తున్నారన్నారు.అధికారంలోకి వచ్చినప్పటి నుండి నియోజక వర్గంలో 7 సార్లు జాబ్ మేళా నిర్వహించి దాదాపుగా 520 మందికి పైగా ఉపాధి కల్పించామన్నారు.అందులో భాగంగా ఈ నెల 21వ తేదీన గూడూరు పట్టణంలోని డి.ఆర్.డబ్ల్యూ కాలేజ్ నందు 16 కంపెనీ లతో దాదాపుగా 680 ఉద్యోగులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని నియోజక వర్గం పరిదిలోని నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డబ్ల్యూ కలశాల ప్రిన్సిపాల్ హనుమంత రావు , జిల్లా నైపుణ్యాధికారి లోకనాదం , ప్లేస్ మెంట్ అధికారి గణేష్ , తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు స్థానిక ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న టి.హారతి విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ నిస్సాంత్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకు న్నారు. శుక్రవారం విజయవాడలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈ ప్రశంసా పత్రాన్ని ఆమె అందుకున్నారు.

ఆడికృత్తిక మహోత్సవానికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సారె సమర్పణ

- పద్మగిరి కొండపై పూర్ణకుంభ స్వాగతం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తనపల్లి గ్రామం పద్మగిరి పై వెలసిన శ్రీ బాలజ్ఞాన దండాయుధపాణి ఆలయానికి శనివారం తుమ్మలగుంట శ్రీ కల్యా ణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పట్టువస్త్రాలను తుడా మాజీ ఛైర్మన్, వైఎస్ఆర్‌సీపీ చంద్రగిరి నియోజక వర్గం ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అందజేశారు.ప్రతి ఏటా తన తండ్రి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆడికృత్తిక రోజున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుండటంతో ఈ ఏడాది ఆయన స్థానంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వస్త్రాలు సమర్పణ చేశారు.ఆలయం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శనానంతరం వేద పండితుల ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విజయసింహా రెడ్డి, హేమంత్ రెడ్డి,తిరుపతి రూరల్ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామి వారికి లోకేష్ రెడ్డి సారె సమర్పణ

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం ఊట్లవారిపల్లి సమీపంలోని ఆనందగిరిపై వెలసిన శ్రీవల్లిదేవసేనసమేత సుబ్రమణేశ్వర స్వామి వారికి చంద్రగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి శనివారం సారె సమర్పించారు. ఆలయంలో కొనసాగుతున్న ఆడి కృత్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా లోకేష్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో యువరాణి వారిని సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు . పురోహితులు తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని డిఎం పురం పంచాయితీ కరవాటికంటే గ్రామంలో నివసించు మచ్చల ఆనందరావు పుట్టినరోజు సందర్భంగా కుమారులు అనిల్ కుమార్, సునీల్ కృష్ణ, వినోద్ యాదవ్, మేనల్లుడు కిషోర్ ఆధ్వర్యంలో అన్నదానం, స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభకు నగదు పురస్కారం

- తమసి సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం

విశాలాంధ్ర - చంద్రగిరి: పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు తొండవాడ మాజీ సర్పంచ్ తపసి సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం టిడిపి నాయకుడు పులికంటి మోహన్ రెడ్డి శుక్రవారం నగదు పురస్కారాలు పంపిణీ చేశారు. తొండవాడ సర్పంచ్ గా విశిష్ట సేవలందించిన తపసి తన కాలాంతరం సైతం సజీవంగా వుండాలనే సంకల్పంతో తపసి అల్లుడు టిడిపి నాయకుడు పులికంటి మోహన్ రెడ్డి 2023-2024 నుండి తొండవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన విద్యార్థులకు రూ.10 వేలు నగదు ప్రోత్సాహకర బహుమతిగా అందించాలని సంకల్పించారు. ఈ నేపథ్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున 2024-25 విద్యా సంవత్సరంలో రాణించిన విద్యార్థులు మొదటి బహుమతి ఎస్. ఫర్షన్ ఆలీ రూ.5 వేలు, ద్వితీయ బహుమతి జె.రూపేష్ కుమార్ రూ.3 వేలు, మూడవ బహుమతి టి. ఉప శ్రీ రూ.2 వేలు వంతున అందజేశారు. విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరంలో పోటీతత్వం అలవరుచుకుని మొదటి మూడు స్థానాలలో నిలిచేందుకు కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ అయ్యప్ప, వైస్ చైర్మన్ రాజేశ్వరి, హెచ్ఎం భాస్కర్, మేడసాని హేమశేఖర్.. టిడిపి నాయకులు ఎస్. ఉమాపతి రెడ్డి, వి.రాఘవేంద్ర, ఎస్. విజయభాస్కర్ రెడ్డి, నందరుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అందని సుఖీభవ ... ఆందోళనలో రైతులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: అర్హులైన రైతుల ఖాతాల్లో రైతుభరోసా డబ్బులను జమ చేసే ప్రక్రియ కొనసాగుతుందని కూటమి ప్రభుత్వం వెల్లడించింది.కుల మతాలకు అతీతంగా అన్నదాతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్తచెప్పింది. ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాల కింద నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్టు వెల్లడించింది. కానీ దీనికి భిన్నంగా ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన రైతులు సుఖీభవ అందలేదని వారు వాపోయారు. మండలంలోని గాజుల పెళ్లూరు గ్రామంలో ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన సుమారు 60 మందికి అన్నదాత సుఖీభవ అర్హత కాలేదని శనివారం వారి గోడు వెళ్లబుచ్చుకున్నారు.అన్నదాత సుఖీభవ' నగదు సాయం కోసం రైతుల కళ్లలో వెలుగులు కనిపిస్తాయనుకుంటే కడుపులో మంట రేగుతున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేసిన ఈ పథకం సొమ్మును డ్రా చేసుకోవడానికి రైతులు బ్యాంకుల వద్ద పరుగులు తీశారు. బ్యాంకులు చుట్టూ ఆనందంగా కనిపించారు. కానీ వారి కళ్ళల్లో వెలుగులు కాదు కదా కడుపు మంట చెలరేగుతున్నది. వారి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో గత ప్రభుత్వంలో నిరుపేదలైన ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం సి.జె.ఎఫ్.ఎస్ భూములను పంపిణీ చేసింది. "ఏకీకృత ఉమ్మడి కుటుంబ వ్యవస్థ" అని అర్థం. ఈ భూములు ఉమ్మడి కుటుంబానికి చెందినవి, ఇక్కడ భూమిని కుటుంబ సభ్యులందరూ కలిసి సాగు చేసుకుని జీవించాలి. ఈ భూములు ఆర్డీవో పేరుమీద పొందుపరిచి ఉంటారు. గత వైసీపీ ప్రభుత్వంలో అందిన విధంగా ఈ ప్రభుత్వంలో అన్నదాత సుఖీభవ నిధులు వస్తాయని ఆశతో ఎదురు చూశారు. అన్నదాత సుఖీభవ కు అర్హత పొందలేక పోయామని వారు వేదన చెందుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ భూములకు సంబంధించిన పట్టాదార నెంబరు, ఖాతా నెంబరును సాగు అనుభవం కింద రికార్డులు ఎక్కించారు గత రెండు సంవత్సరాలు, గత ప్రభుత్వం రికార్డులు అనుభవపూర్వకంగా నమోదు చేసి రైతు భరోసా నిధులు పదేవిధంగా సహాయం అందించారు. ప్రస్తుతం పట్టాదారు పాస్ పుస్తకం ఖాతా నెంబర్ ద్వారా ఈ.కే.వై.సీ ఉంటేనే నిధులు వస్తాయని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో ఎన్నికలప్పుడు రైతులకు అండగా ఉంటానని చంద్రబాబు మాటిచ్చారు. ఏడాదికి రూ.20 వేలు అన్నదాత సుఖీభవ కింద చెల్లిస్తానని చెప్పారు. ఇచ్చిన మాట నెరవేర్చి రైతులకు అండగా నిలిచి రైతు బిడ్డ అనిపించుకున్నాడు." అనుకుంటే పొరపాటే జరిగింది. ఆ ప్రభుత్వంలో ఇచ్చిన రైతు సహాయం ఈ ప్రభుత్వంలో ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారి షణ్ముఖ వివరణ మండ లంలోని 28 పంచాయతీలో ఉన్న రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు సుమారు 4,714 మంది రైతులకు సుమారు కోట్లు 2,35 లక్షలు రూపాయలు అవసరమైన రైతులకు నిధులు మంజూరు అయ్యాయ న్నారు. కచ్చితంగా ఈ .కే.వై.సీ ఆన్లైన్లో పొందుపరుచుకున్నా రైతులకు మాత్రమే అర్హత ప్రకారం నిధులు వస్తాయన్నారు.

ఉత్తమ ఎక్సైజ్ సీఐగా అవార్డు అందుకున్న శిరీషాదేవి

GOVERNMENT OF ANDHRA PRADESH
Prohibition & Excise Department
CERTIFICATE OF COMMENDATION
D. Sirisha Devi, P&EL SHO Karvetinagaram
79th INDEPENDENCE DAY
15th August 2025
NISHANT KUMAR, IAS
Director, Prohibition & Excise,
Andhra Pradesh.

విశాలాంధ్ర - వెదురుకుప్పం: ఎక్సైజ్ శాఖ నందు విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్వేటినగరం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ డి.శిరీషాదేవి ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రాహుల్ దేవ్ శర్మ మరియు డైరెక్టర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమీషనర్ నిశాంత్ కుమార్ చేతులు మీదుగా ఉత్తమ ప్రశంశాపత్రం అందుకున్నారు.శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా విజయవాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ సేవలకు గాను అధికారులకు అవార్డులు అందజేశారు.ఈ క్రమంలో కార్వేటినగరం ఎక్సైజ్‌శాఖ పరిధిలో నాటు సారా అరికట్టడం కోసం అవగాహన కల్పించడం తో పాటు నాటుసారా తయారీ నిర్మూలకు శిరీషాదేవి విశేషం గా కృషి చేసారు.విధుల నిర్వహణలో అంకితభావంను గుర్తించి ఆమెకు ప్రశంశాపత్రం అందించి ఆశాఖ సత్కరించింది. ఆమె అవార్డ్ అందుకోవడంపై పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు అభినందనలు తెలియజేశారు.

భక్తుడికి గుండెపోటు

కాపాడిన తిరుమల వన్ టౌన్ కానిస్టేబుల్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, కంది మండలం, మామిడిపల్లి గ్రామస్తుడు మేడం శ్రీనివాసులు, వయసు 61 సంవత్సరాలు అతను తన కుటుంబ సభ్యులతో పాటు తిరుమల శ్రీవారి దర్శనమునకు వచ్చి, దర్శన అనంతరం రాత్రి 9:30 గంటలకు లడ్డు ప్రసాదాలు తీసుకొని, లడ్డు కౌంటర్ల వద్ద నుండి మ్యూజియం వైపుకు వెళుతుండగా పడమర మాడా వీధిలో ఉన్నట్లుండి శ్రీనివాసులు గుండెపోటు వచ్చి కింద పడిపోగా, ఆ సమయంలో అక్కడే విధుల్లో ఉండిన తిరుమల వన్ టౌన్ పోలీస్ కానిస్టేబుల్ గుర్రప్ప గమనించి, వెంటనే సదరు భక్తుడి వద్దకు చేరుకొని (సిపిర్) చేసి భక్తుడు కొంచెం కోలుకోగా వెంటనే అతనిని అక్కడి నుండి అంబులెన్స్ ద్వారా తిరుమల అశ్విని ఆసుపత్రికి చేర్పించి ప్రథమ చికిత్స అనంతరం అదే భక్తుడిని తిరుపతి సిమ్స్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం కోసం తిరుపతికి పంపడం జరిగింది. భక్తుడికి మెరుగైన చికిత్స చేసి సహ కాలంలో ప్రణాపాయం తప్పిందని డ్యూటీ డాక్టర్లు అతనిని డిశ్చార్జ్ చేసి వాళ్ళ ఊరికి పంపడం జరిగింది. ఈ సంఘటన పోలీస్ కానిస్టేబుల్ సమయ స్ఫూర్తితో భక్తుడిని కాపాడినందున టిటిడి ఉన్నతాధికారులు. తిరుమల వన్ టౌన్ పోలీస్ అధికారులు.భక్తులు, కానిస్టేబుల్ గుర్రప్పను అభినందించినారు.

హరోం హర నామంతో కన్నికల కొండ

విశాలాంధ్ర - పెనుమూరు: మండల కేంద్రంలోని పెనుమూరులో ఉన్నటువంటి కన్నికల కొండపై శ్రీ వల్లి దేవర సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయము నందు హరో హర నామంతో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పెద్దినేని కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భరణి కృత్తిక నక్షత్రాల యందు పెనుమూరు మండల చుట్టుపక్కల 44 గ్రామాల ప్రజలు తమ యొక్క కావడల తీసుకొని కన్నికల కొండపై భక్తులు తమ యొక్క మొక్కులు తీర్చుకొని శ్రీవల్లి దేవర సుబ్రహ్మణ్యస్వామి యొక్క ఆలయ మూల విరాట్ ను దర్శించుకుని భక్తులు తీర్థప్రసాదాలు తీసుకొని వెళ్లే వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా శివరామ శర్మ రాము శర్మ పూజారులుగా పాల్గొనేవారు. ఈరోజు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా స్థానిక ఎస్సై వెంకట నరసింహం బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు.

ముక్కంటి అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం కుమారదేవం గ్రామ వాస్తవ్యులు కాసాని శ్రీహరి గౌడ్ దంపతులు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.1,00,116 లు విరాళంగా అందజేశారు. ఆలయ ఏఈవో మోహన్ ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మోహన్ రావుకు ఉత్తమ ఉద్యాన రైతు పురస్కారం

విశాలాంధ్ర-వి.కోట: 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలానికి చెందిన ఇండేన్ గ్యాస్ డీలర్ మోహన్ రావుకు ఉత్తమ ఉద్యాన రైతుగా మంత్రి, కలెక్టర్ ల చేతుల మీదుగా పురస్కారం లభించింది. మండలంలో డ్రాగన్ ఫ్రూట్ తోటలను విరివిగా పెంచుతూ పండిస్తూ ఉద్యాన పంటలతో మంచి లాభాలను ఆశించవచ్చని అనేక మంది రైతులకు ఆదర్శంగా నిలిచారు. దీంతో శుక్రవారం పంద్రాగస్టును పురస్కరించుకుని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ల చేతలు మీదుగా జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్‌లో ఉత్తమ ప్రశంశ పత్రం అందుకున్నారు.

హీరా మదరసాలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీలో గల హీరా మదరసాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మదరసా మేనేజర్ అజీజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలే దేశాభివృద్ధికి మూలమన్నారు. అనేకమంది వీరమరణాలు, త్యాగాల ఫలితంగా మన దేశానికి అనేక సంవత్సరాల బానిసత్వం పోయి స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశభక్తి గీతాలతో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఫల సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని డి. ఎన్.ఆర్ కమ్యూనిటీ హాల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వై. జె.పి - గూడూరు టౌన్, వెస్ట్ క్లబ్స్ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల క్రమం తప్పకుండా వృద్ధులు కు ఫల సరుకులు నుపంపిణీ చేస్తున్నారు. పాస్ట్ జోన్ చైర్మన్ గురునాధం మనువడు పుట్టిన రోజు సందర్భంగా ఫల సరుకులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్.వి రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల పై దృష్టి సారించాలన్నారు. క్లబ్ సభ్యుల సహకారం మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమం లో వైజేపీ క్లబ్ ప్రెసిడెంట్ సుధాకర్, వెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్. జయ చంద్ర రెడ్డి, ట్రెజరర్ గోపినాథ్ రెడ్డి, మురళి నాయుడు, చంద్ర శేఖర్ రెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్ ఎస్.ఎల్.ఎన్.స్వామి, పాస్ట్ రవీంద్ర రెడ్డి, బాబు రావు, హరి కృష్ణ, భాస్కర్ రెడ్డి, ఇంతియాజ్, హైమావతి పాల్గొన్నారు.

ఘనంగా ఆడికృత్తిక మరియు కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేర్‌లో ఆడికృత్తిక మరియు కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పలమనేరు మున్సిపల్ పరిధిలోని టీఎస్ అగ్రహారంలో వెలసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని పలమనేరు శాసనసభ్యుల అమరనాథ రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన పూజలలో పాల్గొని స్వామివారిని వేడుకున్నారు. సకాలంలో వర్షాలు విరివిగా కురిసి రైతులు మంచి పంటలను పండించాలని అదేవిధంగా ప్రజలందరూ సుఖశాంతులతో ఉండేలా చూడాలని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను ఆలయ మర్యాదలతో సన్మానించి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఇక ఆలయం వద్ద టీడీపీ నేతల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ బి సి కుట్టీ, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, శ్రీధర్, ఖాజా, నాగరాజు,అమరనాథ రెడ్డి, మదన్, రూపేష్, జగదీష్, హరీష్, సుధాకర్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

చంద్రగిరిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ద్వారకా నగర్‌లో గల శ్రీ మురళీకృష్ణ దేవస్థానంలో శ్రీశ్రీ సద్గురు మలయాళ స్వామి గీత సమాజంచే కృష్ణాష్టమి చతుర్ధ బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. 12వ తేది నుండి 17వ తేదీ వరకు విరాళ దాతల సహకారంతో నిర్వహించనున్నట్లు అలాగే అధ్యక్షులు జిసి ఓంకార్ భరద్వాజ్ తెలిపారు. శనివారం ఉదయం మూలవర్లకు స్నపనతిరుమంజనం, అభిషేకం, అలంకరణ, యాగశాల కార్యక్రమములు, తీర్థ ప్రసాద గోష్టి, అల్పాహారం వితరణ జరిగింది. గోపూజ శ్రీకృష్ణ కి లీలా డోలోత్సవం కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం శాశ్వత అన్నదాతల సహకారం, చంద్రగిరి, నరసింగాపురం అయ్యప్ప స్వామి భక్తుల బృందంచే అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం ఉట్లోత్సవం, స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మంగళ హారతులు ఇచ్చి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కె.మునికృష్ణయ్య, చైర్మన్ రాజులగారి మనోహర్ రెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షులు పి. జనార్ధన్ రెడ్డి, రూపేంద్ర, గీతా సమాజ మహిళా బృందం, భక్తులు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరడం వల్ల విద్యార్థుల్లో ఉన్నత విలువలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరడం వల్ల విద్యార్థులకు ఉన్నత విలువలు పెంపొందుతాయని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు అన్నారు. పట్టణంలోని బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణంలో ఇటీవల తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపులో ఉత్తీర్ణులైన స్కౌట్స్ విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే క్రమశిక్షణ, సేవా నిరతి, దేశభక్తి వంటి ఉత్తమ లక్షణాలు అలవరిచేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. తృతీయ సోపాన్, రాజ్యపురస్కార్ వంటి సర్టిఫికెట్స్ పొందిన వారికి ఉన్నత విద్య ప్రవేశాలకు 0.05 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అనంతర ఏపీజే అబ్దుల్ కలాం స్కౌట్ విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చి, తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ లో ఉత్తీర్ణులవడానికి కృషి చేసిన స్కౌట్ మాస్టర్ షేక్ అజారుద్దీన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె. రఫీ, మునిరాజ, ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయంలో ఘనంగా గోకులాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఆధ్వర్యంలో శనివారం గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోకులాష్టమిని పురస్కరించుకుని ఆలయంలోని బిక్షాల గాలిగోపురం వద్ద ఉన్న సప్తగోకులం, దక్షిణ గాలిగోపురం వద్ద ఉన్న సప్తగోకులం, భరద్వాజతీర్థంలో ఉన్న గోశాలలో గోమాతలకు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. గోశాలలో ఉన్న గోవులకు విశేష అలంకారాలు చేసి సాంప్రదాయపద్ధతిలో పసుపు కుంకుమ ప ఎట్టి అలంకారాలు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం గోమాతలకు నైవేద్యం సమర్పించారు. డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ గోమాతలను పూజిస్తే ముక్కోటి దేవతలను పూజించిన ఫలం దక్కుతుందన్నారు. గోమాత ఎక్కడ సంతోషంగా ఉంటే అక్కడ ప్రజలు సుఖజీవనం సాగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఆలయ వేదపండితులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

కొండల్లో ఆదవరంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేవీబీపురం మండలం కొండల్లో ఆదవరంలో శనివారం శుకబ్రహ్మాశ్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీభక్త కన్నప్ప ఆస్పత్రి వారి ఆధ్వరంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పలువురు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ చంద్రప్ప కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి... అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబరంలో ఆస్పత్రి నర్సులు భవానిప్రియ, రవి, కో-ఆర్డినేటరు వి. దొరస్వామి, ప్రగతి సంస్థ ప్రభాకర్, సభ్యులు గుణశేఖర్, కుమార్ రత్నం, సర్పంచ్ రవి పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

విశాలాంధ్ర-వి.కోట: మండలంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని మండలంలోని యాదవ కులస్థులు వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. స్థానిక రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఉత్సవమూర్తిని పట్టణంలోని వీధుల్లో ఊరేగించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా పిల్లనగ్రోవితో యాదవ కుల సాంప్రదాయ నృత్యాలు, కోలాటాలు, డి.జే.లు, డప్పులు, మహిళల బృంద నృత్యాలు నడుమ బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ని వేణుగోపాల స్వామి ఆలయం నుండి వీధుల గుండా వైఎస్సార్ సర్కిల్ చేరుకొని ప్రధాన రహదారి నుండి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ఊరేగింపు తిరిగి వేణుగోపాల స్వామి ఆలయం చేరుకుంది. ఊరేగింపు సందర్భంగా ప్రధాన రహదారి పై ట్రాఫిక్ కు అంతరాయం కలగ కుండా స్థానిక అర్బన్ సిఐ సోమశేఖర్ రెడ్డి సిబ్బందిని నియమించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూశారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి నందు ఫిర్యాదుల పెట్టె ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో శనివారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తల్లి బృందమ్మ ఫిర్యాదుల పెట్టెను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి ఇక్కడ వచ్చే రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేశామన్నారు. రోగులకు ఆస్పత్రి సిబ్బంది వల్ల కానీ, వైద్య సౌకర్యాలు అందించడంలో నిర్లక్ష్యం ఉన్న , ఇక ఎటువంటి సమస్యలు ఉన్న ఈ ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు పత్రం రాసి ఈ ఫిర్యాదు ఈ పెట్టెలో వేస్తే, ఈ ఫిర్యాదులను హాస్పిటల్ కమిటీ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వాటిని ప్రతి వారం పరిశీలించి, ఈ ఫిర్యాదు పెట్టెలు వచ్చిన సమస్యలు పరిష్కరించే విధంగా కార్యాచరణ చేపడతారన్నారు. తద్వారా రోగాలకు మెరుగైన వైద్యంతో పాటు మెరుగైన సేవలు కూడా లభిస్తాయని, కాబట్టి ఈ సదవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ ఆస్పత్రి నందు మెరుగైన వైద్య పరికరాలు ఉన్నాయని ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన చికిత్స తీసుకోవచ్చున్నారు. ఎక్రే, ఈసీజీ ఇంకా మంచి మంచి వైద్యపరికరాలు ఈ ఆసుపత్రిలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి కమిటీ సభ్యులు, గరికపాటి రమేష్,వినయ్, సుమతి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె,మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

సుబ్రమణ్య స్వామి ఆలయానికి వెండి కిరీటాలు బహూకరణ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని చారాల గ్రామంలో వెలసిన కాశీ విశ్వేశ్వర ఆలయం నందు సుబ్రమణ్య స్వామి విగ్రహాలకు 70 వేల రూపాయలు విలువ చేసే వెండి కిరీటాలను బహూకరణ చేసి అలంకరణతో పాటు స్వామివారికి కావళ్ళు కూడా చెల్లించుకున్నారు గ్రామంలోని గ్రామంలోని కరికాల మల్లికార్జున రత్నమ్మల కుటుంబ సభ్యులచే అందజేశారు కే శంకర్ ఈశ్వరి పోస్ట్ మాన్ ముద్దప్ప శ్రీదేవి కే శివశంకర్ రాజేశ్వరి రాజేంద్ర సావిత్రి రవికుమార్ విద్యాధరణి కే సుబ్రహ్మణ్యం రమాదేవి సొంత ఖర్చులతో అన్నదానం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.

కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం పాత పంచాయతీ కార్యాలయం వద్ద 11 కేవీ విద్యుత్ స్తంభం కూలడానికి సిద్ధంగా ఉన్నది. ఇది ట్రాన్సారం పక్కనే ఉంది కాబట్టి కూలినట్లయితే భారీ ప్రమాదం తప్పదని పరిసర ప్రాంత ప్రజలు భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో ప్రక్కనున్న ఈ చెట్లను తాకినట్లయితే కరెంటు సరఫరా అవుతుందని, సంబంధిత శాఖ వారికి ఈ విషయమై ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రయోజనం లేకపోయిందని, రద్దీగా ఉన్న ఈ ప్రదేశంలో స్కూలు విద్యార్థులు ఎక్కువగా సంచరిస్తుంటారు కాబట్టి, వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు తెలియజేస్తున్నారు.

బాలసుబ్రమణ్యం ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-చౌడేపల్లి: యోగ నందీశ్వర ఆలయంలో వెలసిన బాలసుబ్రమణ్యం ఆలయానికి ఉదయం చండీ హోమం గణపతి పూజ వేద పండితులచే నిర్వహించారు స్వామివారిని ప్రత్యేక అలంకరణలు దర్శనం కల్పించారు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు అధిక సంఖ్యలో భక్తులు కావలెను చెల్లించుకున్నారు వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం తీర్థ ప్రసాదాలు ప్రతి ఒక్కరికి అందేలా గ్రామస్తులు సహకారంతో అత్యంత వైభవంగా రోడ్డు నుంచి ఆలయం వరకు అలంకరణలతో దీప కాంతులతో నిర్వహించడం వీరప్పల్లి గ్రామస్తులకు ప్రత్యేకతగా నెలకొన్నది.

బంగారుపాళ్యంలో వివాహిత దారుణ హత్య

విశాలాంధ్ర-చిత్తూరు: బంగారుపాళ్యం లో శనివారం దారుణం చోటుచేసుకుంది. తాళికట్టిన భర్త తన భార్యను అత్యంత దారుణంగా గొంతు కోసి హత్య చేశాడు. ఈ ఘటన మండలంలో కలకలం రేకెత్తించింది. బంగారుపాలెం మండలం కొదలమడుగు గ్రామానికి చెందిన ప్రియాంక (25)కు అదే గ్రామానికి చెందిన హరిబాబుకు మూడు సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఏడాదిన్నర బాబు ఉన్నాడు. అయితే వీరి సంసారం కొద్దిరోజులపాటు సజావుగా జరిగిన తదుపరి కుటుంబంలో కలహాలు నెలలు ఉన్నాయి. ఈ క్రమంలో భార్యపై అనుమానం పెంచుకున్న హరిబాబు శనివారం ఇంట్లో ఉన్న తన భార్యను అత్యంత కిరాతకంగా గొంతు చేసి హత్య చేసి పారిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు బంగారుపాళ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో శనివారం ఘనంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. వారి చేత ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఆ ప్రాంతం సందడిగా మారింది. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ పిల్లల్లో సంస్కారం, భక్తి, సాంస్కృతిక విలువలను పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి కార్యదర్శి మంగిరెడ్డి, సభ్యులు సుబ్రహ్మణ్యంరెడ్డి, ప్రబంధకారిణి కార్యదర్శి కేవీఎస్ రాజేష్‌శర్మ, సుబ్రహ్మణ్యం, ప్రధానాచార్యులు సుచరిత, మాతాజీలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సాయిరాం పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్టలో గల సాయిరాం ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులకు శ్రీకృష్ణుడు, రాధ, రుక్మిణి, గోపికల వేషం ధరింప చేశారు. పాఠశాలలో శ్రీకృష్ణునికి పూజలు చేశారు. అదేవిధంగా శ్రీకృష్ణాష్టమి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. చిన్నారులచే ఉట్టి కొట్టించి వేడుకలు చేసుకున్నారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింపచేశాయి. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంటు మాలతి, ప్రధానోపాధ్యాయులు కేసీ కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం కేసులో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న తులకనం హిమకిషోర్ (30) అనే యువకుని శనివారం అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ లావణ్య తెలిపారు. పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధికి చెందిన హిమకిషోర్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లే మార్గంలో గల అయ్యలనాడు చెరువు కట్టపై అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా.. దానిని స్వాధీనం చేసుకుని నిందితుని అరెస్టు చేశామని సీఐ లావణ్య చెప్పారు.

సుబ్రహ్మణ్యం స్వామి వారికి పట్టు వస్త్రాలు

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట పట్టణం రాజగోపాలపురంలోని శ్రీరామ మందిరంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సూళ్లూరుపేట మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు యాదవ సంఘం నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుబ్రహ్మణ్యంను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

భగవద్గీత పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణ జయంతి సందర్భంగా తిరుపతికి చెందిన సుంకల గిరిజమ్మ, సుబ్రహ్మణ్యం, కంచి త్యాగరాజు కంచి మోహన్ ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం కృష్ణాష్టమికి భగవద్గీత పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి వీఆర్వో ప్రసాద్, శ్రీధర్ టీటీడీ ఏఈఓ రవికుమార్ ఆది అధికారి సురేష్ కుమార్ అర్చకులు రమేష్ తదితరు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో కృష్ణాష్టమి సందడి

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరంలో టీటీడీ అనుబంధంలో ఉన్న ప్రముఖ వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమని వేడుకలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా శనివారం వేకువ జామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాల, కొలువు, అర్చన వంటి నిత్యకైంకర్యాలను చేపట్టా రు. అలాగే స్వామివారి మూలవిరాట్టు పట్టువస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం 10 నుంచి 11 గంటల వరకు రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఉత్సవ మూర్తులకు వేదపండితులు వేద మంత్రాల నడుమ స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 5.30 నుంచి 6.30వరకు టీటీడీ వేద పండితులు వేద మంత్రాల నడుమ ఆస్థానం. పురాణ పఠనం నిర్వహించారు. అదే విధంగా రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలుడు తిరుచివాహనంపై ఆశీనులై ఆలయ మాడవీధుల్లో విహరించారు. దీంతో భక్తులు కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు.-అలరించి నృత్యనివేదన ప్రతి ఏడాది ప్రకారం బొబ్బిలి వంశస్తులైన బొబ్బిలి రంగారావు దత్తపుత్రుడు బొబ్బిలి ప్రసాద్ వేణుగోపాల స్వామి సమీక్షంలో చేసిన నాట్యం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. ప్రతి ఏడాది తన వంశస్తులు మొక్కుబడి ప్రకారం కృష్ణాష్టమి నాడు తన నృత్యప్రదర్శన చేయడం ఆనవాయితీ అన్నారు. నాట్యాన్ని తిలకించడానికి పలు మండలాల నుంచి భక్తులు తరలిరావడం విశేషం ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవికుమార్, సోముశేఖర్, ఆలయ అధికారి సురేష్కుమార్,బాబు సురేష్, అర్చకులు రమేష్, గోపాల్, శబరిష్,టీటీడీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

భీమల మునికృష్ణ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణ టిడిపి నాయకులు, 24వ వార్డ్ మాజీ కౌన్సిలర్ భీమల మునికృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని రాజగోపురం (దేవాంగ వాహన మండపం) మరియు పట్టణంలో పలు ప్రాంతాలలో భీమల మునికృష్ణ మిత్రుల అధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపురం వద్ద నిర్వహించిన అన్నదానం కార్యక్రమం వద్దకు ఎమ్మెల్యే మాతృమూర్తి బొజ్జల బృందమ్మ భీమల మునికృష్ణకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్, గంగలపూడి హరి, వంకాయల సిద్దులయ్య, శ్రీను, బాలాజీ రెడ్డి, వినయ్, ఖాదర్, భీమల మునికృష్ణ మిత్రులు, పట్టణ తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

ఒంగోలు మహాసభలను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిన్నిరాజపిలుపు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఈనెల 28న ఒంగోలు పట్టణంలో రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిన్ని రాజ్ పిలుపునిచ్చారు. మండలంలోని కనమనంబేడు గ్రామంలో శనివారం సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చిన్ని రాజ్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి 28వ రాష్ట్ర మహాసభలు ప్రకాశం జిల్లా ఒంగోలు లో ఈనెల 23వ తేదీ నుండి 25.వ తేదీ వరకు ఘనంగా జరుగుతున్నాయని ఈ మహాసభను మండల ప్రజలు ముందు రోజు 23వ తేదీన వేలాది మందితో ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు ప్రజలకు పిలుపునిచ్చారు. మూడు రోజులు పాటు జరుగుతున్న మహాసభలలో ఆర్థిక రాజకీయ సామాజిక అంశాలపై ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై దేశ సమైక్యత సమగ్రత కోసం విభజన హామీలు అమలు కోసం పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కోసం పారిశ్రామిక అభివృద్ధి విద్యార్థి యువజన శ్రామిక మహిళ దళిత మైనారిటీల సమస్యలపై ఉద్యోగ ఉపాధ్యాయ అవుట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల సమస్యలపై పరిష్కారం కోసం భవిష్యత్తు ఉద్యమం కార్యాచరణ రూపొందించుకొని సమరశీల పోరాటాలకు సమయత్తం అయ్యేందుకు మహాసభలు వేదిక కానున్నాయి. సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య మాట్లాడుతూ కరువు వలసలు ఆత్మహత్యలు శాశ్వత విముక్తికి పెండింగ్లో ఉన్న గాలేరు నగిరి హంద్రీనీవా తెలుగు గంగా వెలుగొండ ప్రాజెక్టులు పంట కాలవలు పూర్తికి అటవీ అనుమతులు నిధులు నికర జలాల కేటాయింపులో నిర్లక్ష్యం చేస్తున్నది పై సమస్యలు పరిష్కారానికి మహాసభలో చర్చించి పోరాట కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని పై నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రమణయ్య. యువజన సంఘం నాయకులు షణ్ముగం ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు వీరాస్వామి రమణయ్య సుబ్రహ్మణ్యం గురవమ్మ పాల్గొన్నారు.

కుక్కల సంచారంపై మున్సిపాలిటీ చర్య

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవలి రోజులుగా వీధి కుక్కల సంచారం పెరగడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా కార్వేటినగరం రోడ్డు, కృష్ణానగర్, లక్ష్మీనగర్, వేదవ్యాస స్కూల్, కాలనీల్లో కుక్కల విరివిగా తిరుగడం వల్ల కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి, శనివారం పశుసంవర్ధక శాఖ సహకారంతో ప్రత్యేక హస్బెండరీ వాహనం ద్వారా వీధి కుక్కలను పట్టుకున్నారు. సిబ్బంది కాలనీ వీధుల్లో పర్యటించి పలు కుక్కలను పట్టుకొని మున్సిపాలిటీ ఆధీనంలోని కుక్కల సంరక్షణ కేంద్రానికి తరలించారు. అధికారులు మాట్లాడుతూ ప్రజల భద్రతకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, మున్సిపాలిటీ తరపున నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే కుక్కల సంచారం అధికంగా ఉన్న ప్రాంతాలను మున్సిపాలిటీకి వెంటనే తెలియజేయాలని పౌరులను కోరారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని వేడుకలకు మండలంలో శనివారం కృష్ణ మందిరాలు గ్రామాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు శ్రావణ బహుళ అష్టమినాడు శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా వేడుకలు జరుపుకుంటారు.. దశావతారాల్లో కృష్ణావతారం ఒక్కటిగా చెప్పుకుంటారు. భక్తకోటిని పులకింపజేసే పర్వదినాలలో కృష్ణాష్టమి విశిష్టమైనది.కృష్ణుడు తన చిన్న తనంలో ఇష్టమైన పాలు, పెరుగు, వెన్న ఇలా గోపికల ఇంట దొంగలించి తన స్నేహితులకు పంచి పెట్టేవాడు.మండల కేంద్రంలోని కృష్ణ మందిరంలో యోగ గురువు సురేష్ నాయుడు పూజలు నిర్వహించారు.వేడుకల నేపథ్యంలో తల్లిదండ్రులు సైతం తమ చిన్నారులకు రాధా, కృష్ణుల వేషాలు వేయించి ముచ్చటపడ్డారు.

అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాలను స్వయంగా పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం లోని ఉట్లవారిపల్లి ఆనంద గిరి పై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి 77వ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని మూడు రోజులుగా బ్రహ్మోత్సవాలను స్వయంగా పరివేక్షిస్తు న్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు. వివిధ రకాల పుష్పాలతో ఆలయ ప్రాంగణాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. పులివర్తి నాని ప్రత్యేక శ్రద్ధ వహించి భక్తులకు అసౌకర్యాలు కలగకుండా చూస్తున్నారు. భక్తులకు ఉచిత త్రాగునీరు, మజ్జిగ, లడ్డు, అన్న దానం కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు త్వరితగతిన దర్శనభాగ్యం కలిగేలా ధర్మకర్తల మండలి సభ్యులతో, అధికారులతో కలసి చర్యలు చేపట్టారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత, ప్రత్యేక వైద్య శిబిరాలు, పోలీసు యంత్రాంగంతో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.

అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారుల కన్నెర్ర

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తనపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 228లో ఉన్న కాలువ పోరంబోకు భూమిలో కొందరు ఆక్రమణదారులు వరుసగా వచ్చిన సెలవులను సద్వినియోగం చేసుకుని ప్రహరీ గోడ నిర్మాణానికి పాల్పడిన విషయం శనివారం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించారు. గ్రామ రెవెన్యూ అధికారి ఎం.వలర్మతి,తహసీల్దార్ రామాంజుల నాయక్ ఆదేశాల మేరకు అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించి, అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీ గోడను కూల్చివేసి నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రామాంజుల నాయక్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం ఉన్న కాలువలు, చెరువులు, రహదారులపై ఎటువంటి ఆక్రమణలు సహించబోమని, కాలువ భూములు ప్రజల ఆస్తి.వాటిని రక్షించడం మనందరి బాధ్యత అని ఎవరైనా అక్రమ నిర్మాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. గ్రామ రెవెన్యూ అధికారి వలర్మతి మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలి. లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మేరీ వృద్ధాశ్రమంలో కృష్ణారావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేటలో సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన నాయకులు అట్ల కృష్ణారావు జన్మదిన వేడుకలు నాయుడుపేట మేరీ వృద్ధుల ఆశ్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజుని పురస్కరించుకుని వృద్ధులకు ఆశ్రమం కి నిత్యవసర సరుకులు మరియు దుప్పట్లు 5000 రూపాయలు నగదు అందజేశారు. అనంతరం జనసేన సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్. నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ అట్ల కృష్ణారావు జన్మదిన వేడుకలను వృద్ధులతో కలిసి చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన నాయకులు ఉయ్యాల ప్రవీణ్ హాజరయ్యారు. ఆయనతోపాటు జనసేన పార్టీ అభిమానులు గిండి సతీష్, సుమతి రావు, శేఖర్, బాలు, మున్నా, శీను, మహేష్, పవన్ వినోద్ పాల్గొన్నారు.

ఘనంగా వైకాపా యువత చందు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని వైఎస్ఆర్సిపి విద్యార్థి సంఘం నాయకుడు చందు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి నివాస గృహంలో కార్యకర్తలు నడుమ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెంకటేష్ నాయుడు, వయ్యాల మనోహర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, శివరామిరెడ్డి, అంకయ్య, పసల కృష్ణయ్య, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్య స్వామి వారికి సమర్పణ

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలోని ఆనంద గిరిపై వెలసి ఉన్న శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యస్వామి వారికి మాజీ తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శనివారం సారె సమర్పించారు. ఆలయంలో కొనసాగుతున్న 77వ ఆడి కృతిక బ్రహ్మోత్సవాల సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సారె సమర్పించారు. ఈ మేరకు తుమ్మలగుంట శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పట్టువస్త్రాలు, పూలు, రకరకాల పండ్లు, పసుపు, కుంకుమలతో సారెను తీసుకువెళ్లి సమర్పించారు. తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, జిల్లా వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు సారెను తీసుకొని ఉదయం 7 గంటలకు ఆలయం వద్దకు చేరుకున్న మోహిత్‌రెడ్డి 8గంటలకు ఆలయంలో పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం స్వామి దర్శనం చేసుకోగా ఆలయ అధికారులు ఆయనకు మర్యాదలు చేసి వేద ఆశీస్సులు అందించారు. అనంతరం స్వామి వారి ప్రతిమను అందజేసి తీర్థప్రసాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినాయక చవితి మంటపాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట మండలంలో వినాయక చవితి పండగను ప్రశాంతంగా నిర్వహించుకుని, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో ముగించాలని సీఐ మురళీకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక సూళ్ళూరుపేట పోలీస్ స్టేషన్లో వినాయక మండప నిర్వాహకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన సీఐ మురళీకృష్ణ మాట్లాడుతూ ఇలా ముందస్తు చర్యలు తీసుకోవాలి:వినాయక చవితి మండపాలు, పందిళ్లు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కూడిన కమిటీగా ఏర్పడి వారి వివరాలను సంబంధిత పోలీసు స్టేషన్లో తెలియజేయాలి.వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకున్న స్థలానికి చెందిన యజమాని లేదా సంబంధిత విభాగపు అధికారుల అనుమతి తీసుకోవడం తప్పనిసరి.అగ్నిమాపక శాఖ, విద్యుత్ అధికారుల అనుమతి తీసుకోవాలి. నిబంధనల ప్రకారం పందిళ్ళు, మండపాల వద్ద ఇసుక లేదా మంచినీళ్లను ఏర్పాటు చేసుకోవాలి.మండపాల వద్ద అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ తీగలు, ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో తగిన జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లాంటి ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన వైరింగ్ చేయించాలి.గణేష్ విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం, నిమజ్జనానికి ఉపయోగించే వాహనానికి సంబంధించిన వివరాలను విధిగా తెలియజేయాలి. ఏమైనా మార్పులుంటే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.రాత్రివేళ మండపాల వద్ద నిర్వాహక కమిటీ సభ్యులు, ప్రతినిధులు కాపలా ఉండాలి. రాత్రి వేళల్లో మండపాల వద్ద విలువైన వస్తువులను ఉంచరాదు. మండపాలు, పందిళ్ల వద్ద శబ్దకాలుష్య క్రమబద్ధీకరణ, నియంత్రణ నిబంధనలు-2000 ప్రకారం స్పీకర్లను ఉపయోగించాలి. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను ఉపయోగించాలి. రోడ్లపైన విగ్రహాలను పెట్టరాదు. రోడ్లపై ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలిగించేలా ఫ్లెక్సీలు, బ్యానర్లను ఏర్పాటు చేయరాదు. ఊరేగింపు సమయంలో పోలీసుల అనుమతి లేకుండా వేషధారణలు, అధిక శబ్దం వచ్చే వాయిద్యాలకు అనుమతి లేదు. నిమజ్జనానికి ఉపయోగించే వాహనం మంచి కండిషన్లో ఉండేలా జాగ్రత్త పడాలి. అలాగే లైసెన్స్, అనుభవం కలిగిన డ్రైవర్లను నియమించాలి. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉంటే వెంటనే పోలీసు అధికారులకు తెలియజేయాలి. డయల్ 112కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. ఈ సమావేశం కార్యక్రమంలో సూళ్ళూరుపేట ఎస్సై వేటూరి బ్రహ్మనాయుడు, ట్రైనింగ్ ఎస్సై శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీజ మహిళా పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

విశాలాంధ్ర-వి.కోట: వి.కోట మేజర్ పంచాయతీ పరిధిలోని పి.కొత్తూరు గ్రామంలో ఉన్న శ్రీజ పాల శీతలీకరణ కేంద్రంలో శనివారం శ్రీజ డైరీ యాజమాన్యం శ్రీజ పశు సంరక్షణ కిట్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 2024-25 ఆర్థిక మాసంలో డైరీకి పాలు సరఫరా చేసిన శ్రీజ మహిళా యజమానులకు వారి అర్హత ఆధారంగా శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గత నెల జులై 17 తేదీన కుప్పం ద్రావిడ యూనివర్సిటీలో నిర్వహించినటువంటి బోనస్ పంపిణీ కార్యక్రమంలో సుమారు 57,882 మంది శ్రీజ మహిళా యజమానులకు లీటరుకు అరవై పైసలు చొప్పున రూ. 13,01,99,918 కోట్లు బోనస్ గా అందించడం జరిగిందని తెలిపారు. ఇదే సందర్భంలో పి.కొత్తూరు పాల సేకరణ కేంద్రం పాలమిత్ర నారాయణ స్వామి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముప్పై ఒక్క మంది పాల ఉత్పత్తి దారులకు శ్రీజ పశు సంరక్షణ కిట్స్, పశు గ్రాసం కొరకు పౌడర్ సీడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏరియా పి.బి.ఐ ఎగ్జిక్యూటివ్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీజ మహిళల అభివృద్ధి కోసం మహిళాలే నడిపిస్తున్న డైరీ శ్రీజ అని పేర్కొన్నారు. శ్రీజ డైరీకి పాలుపోసే సభ్యుల నుంచి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ వరకు అంతా మహిళ పాల ఉత్పత్తిదారులే ఉన్నారని, ప్రతి ఆర్థిక సంవత్సరంలో శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కు వచ్చే లాభాలలో 80% వరకు తిరిగి మహిళా యజమానులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ప్రపంచంలోనే అతిపెద్ద మహిళా పాల ఉత్పత్తిదారుల సంస్థని దాదాపు 1,20,000 మంది మహిళా పాల ఉత్పత్తిదారులు నడిపిస్తూ దక్షిణ భారతదేశంలోని నాలుగు రాష్ట్రాలలో (ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తమిళనాడు, తెలంగాణ) వివిధ ప్రాంతాలలోని 4000 గ్రామాల నుండి రోజుకు 7.5 లక్షల లీటర్ల పై చిలుకు పాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ సహకారంతో మహిళల సాధికారత కోసం పనిచేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పాల ఉత్పత్తిలో మూడో స్థానంలోనూ భారతదేశంలో ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ సంస్థలలో రెండో స్థానంలో శ్రీజ డైరీ ఉందని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏరియా సూపర్వైజర్స్ నాగరాజ్, కిషోర్ రెడ్డి, పాల్గొన్నారు చివరగా వెటర్నరీ అసిస్టెంట్ మోహన్ యాదవ్ పశువుల సంరక్షణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలను పశువుల దాణ, మినరల్ మిక్చర్ మరియు కీరసాగర్ ఉపయోగించడం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు.

సూళ్లూరుపేటలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని పీర్ల చావడి సెంటర్ వద్ద శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని పాండురంగ యాదవ్ ఆధ్వర్యంలో మిత్ర బృందం కలిసి కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోమాత పూజ, శ్రీకృష్ణుని ప్రతిమను ప్రతిష్ఠించి శ్రీ స్వామివారికి అష్టోత్తర పూజ విశేష పూజలను అందించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, ఉట్టి కార్యక్రమం తోపాటు కోలాటాలు భక్తులను ఎంతగానో భక్తి పరవశం చేశాయి. శ్రీ స్వామివారి దర్శనార్థం భక్తులు భారీగా తరలివచ్చి శ్రీ స్వామివారి ని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మీసన్, వాసు, హేమంత్ కుమార్ శర్మ, శ్రీనివాస రెడీమేడ్ రమేష్, రామ్మూర్తి, బాలాజీ పాల్గొన్నారు.

తమ్మినపట్నం రామాలయంలో క్రిష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-చిల్లకూరు: శ్రీ క్రిష్ణ జన్మాష్టమి సందర్భంగా తమ్మినపట్నం శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరాముడిని, శ్రీ క్రిష్ణునిగా అలంకరించి ఆలయ అర్చకులు ప్రత్యేక విశేష పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం వివిధ రకాల పుష్పాలతో పూలంగి సేవ మరియు పల్లకి సేవలను నిర్వహించారు. ఆలయ ఇవో గిరిక్రిష్ణ , టీడీపీ నాయకులు కోట సతీష్ యాదవ్, భక్తాని రామయ్య, కొప్పాల సుబ్రమణ్యం పాల్గొన్నారు. భారీ సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలను స్వీకరించారు.

శ్రీకృష్ణ మందిరంలో పుష్ప యాగం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం చెంచు లక్ష్మీ కాలనీలో వెలిసి ఉన్న శ్రీకృష్ణమందిరంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శనివారం పుష్ప యాగం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉభయదాత, ఏపీ ఎన్ జీవో యూనియన్ నేత చెంచురత్నం యాదవ్, శ్యామల దంపతులు ఆధ్వర్యంలో ఈ పుష్పయాగం చేశారు. శ్రీకృష్ణుని మూల విరాట్ కు విశేష అలంకారం చేసి పూజలు జరిపారు. వివిధ రకాల పుష్పాలతో అర్చనలు చేశారు. వేద మంత్రోచ్ఛరణల నడుమ మంగళ వాయిద్యాలు, భక్తుల గోవింద నామ స్మరణల మధ్య ఈ పూజలు చేశారు. సుమారు టన్ను పుష్పాలు తో పుష్ప యాగం నిర్వహించారు. భక్తులు పుష్ప యాగం ను తిలకించి ఆధ్యాత్మిక తన్మయంతో పులకిస్తూ గోవింద నామ స్మరణలు చేస్తూ భక్తిశ్రద్ధలతో ప్రణమిల్లి పరవశించారు.

గోసంరక్షణ నిధికి విరాళం



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహించే గోశాల కు శనివారం గుంటూరు వాస్తవ్యులు అద్దేపల్లి దీప్తి, మహేశ్వరి అనే భక్తులు దంపతులు రూ.1,11,116 విరాళం గా అందజేశారు. ఆలయ ఏఈవో మోహన్ ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పని ప్రదేశాల్లో మహిళల రక్షణపై అపోలోలో అవగాహన

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు మురకంబట్టులోని అపోలో విశ్వ విద్యాలయంలో శనివారం అధ్యా య-2025 కార్యక్రమాల్లో భాగం గా వ్యక్తిత్వ వికాస మార్గాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యుడు, న్యాయమూర్తి గద్వాల్ సలీం మాట్లాడుతూ, పని ప్రదేశాల్లో మహిళల భద్రత అనే అంశంపై సుదీర్ఘ వివరణ ఇచ్చారు. మహిళలపై లైంగిక వేధింపులు నివారణ కోసం రూపొందించిన పోష్ చట్టం ప్రకారం ప్రతి విద్యాసంస్థలో అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఉండడం తప్పనిసరి అని, ఈ విషయంలో అపోలో విశ్వవిద్యాలయం ముందుందని చెప్పారు. అలాగే, విశాఖ వర్సెస్ రాజస్థాన్ రాష్ట్రం కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పు ఆధారంగా చట్టం మరింత బలపడినదని, ఆ తీర్పు మహిళల భద్రతకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించిందని వివరించారు. న్యాయమూర్తి గద్వాల్ సలీం, యువత మంచి మార్గంలో ముందుకు సాగాలంటే నైతిక విలువలు, దేశభక్తి అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అకడమిక్ డిప్యూటీ డైరెక్టర్ డా. వివేకానందన్, ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీ ఇన్‌ఛార్జ్ డా.హిమబిందు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దోమల బాబాయ్ దోమలు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పురపాలక సంఘ పరిధిలో 27 వార్డులు దాదాపు 60 వేల జనాభా 15 వేల గృహాలు ఎక్కడ కూడా దోమలతో యుద్ధం చేసే ప్రయత్నం పురపాలక సంఘ అధికారులు చేయడం లేదని ఎక్కడ చూసినా స్థానికులు ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి జనవరి 2025 నుండి నేటి వరకు దోమలు చంపే ప్రయత్నం ప్రయత్నం పురపాలక సంఘం అధికారులు పట్టించుకోలేదు. ఏ కాలవను కూడా ఆయిల్ చల్లటం లేదు ఏ గుంతలు ఏ నీటి నిల్వ ప్రదేశాలు ఒక్క ప్యాకెట్ బీజింగ్ కూడా వేయలేదు పోనీ ఊరు మీద ప్రజానీకం మెప్పు కోసమైనా పొగ వదిలింది లేదు దోమలు ప్రజల పైన ప్రతిని యుద్ధమే యుద్ధం ప్రజలు అనుభవించడానికి సిద్ధం పట్టించుకోని పురపాలక సంఘ అధికారులు కొంత గొప్ప పారిశుద్ధ్య కార్మికులు టయానికి చత్తెత్తి పుణ్యం కట్టుకుంటున్నారని స్థానికులు అంటున్నారు. ఇకనైనా పురపాలక సంఘం అధికారులు పుత్తూరు పాలకవర్గం మేల్కొని దోమల పైన చర్యలో తీర్మానాలు చేయాలి ప్రజలందరూ కోరుకుంటున్నారు. భవిష్యత్తులో మేలు జరుగుతుందని ప్రజలందరూ కోరుకుంటున్నారు.

ట్రాన్స్‌జెండర్స్‌చే పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి: ప్రముఖ రచయిత, కవిసారథి డైనమిక్ రైటర్ కత్తిమండ ప్రతాప్ రాసిన "ట్రాన్స్ జెండర్ ట్రూ స్టోరీ" (అతడు -ఆమె) పుస్తకం శనివారం తిరుపతిలో ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. పుస్తకావిష్కరణలో పాల్గొన్న ట్రాన్స్ జెండర్లు భావోద్వేగంతో మాట్లాడారు. "ఇది మా కోసం రాసిన పుస్తకం. మేము ఎదుర్కొంటున్న బాధలు, సమాజం చూపుతున్న వివక్ష, మగాడిగా పుట్టి అమ్మాయిగా జీవించాల్సి వచ్చిన ఆవేదన ఇవన్నీ కళ్ళకు కట్టినట్టు ప్రతాప్ వర్ణించారు. మా కష్టాలు, మా కలలు, మా గౌరవం అన్నింటినీ సమాజం ముందుంచిన గొప్ప రచన ఇది" అని తెలిపారు. "హర్షిణి కథ కేవలం ఒకరి జీవిత కథ కాదు, ఇది ప్రతి ట్రాన్స్‌జెండర్ మనసులో మోగే నొప్పి, గౌరవం కోసం జరిగే పోరాటం, సమాజం మారాలని చెప్పే చైతన్య గళం. ఈ పుస్తకం ద్వారా వారి జీవన గాథకు సాహిత్య రూపం ఇచ్చి, సమాజానికి అద్దం పట్టాలని ప్రయత్నించారని అన్నారు. ఇది కన్నడ భాషలో కూడా రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ పుస్తకం ట్రాన్స్‌జెండర్ హక్కుల చరిత్రలో ఒక ప్రధాన ఘట్టంగా పేర్కొన్నారు. ప్రతాప్ మా భావోద్వేగాలను అర్థం చేసుకుని కంటతడి పెట్టేలా ఈ పుస్తకం రాసారని, రచయితకు అభినందనలు తెలిపారు. తిరుపతిలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమం ట్రాన్స్‌జెండర్ గౌరవయాత్రలో ఒక ప్రేరణాత్మక అడుగుగా నిలిచింది. హాసిని మాలిక్, అను మాలిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చల్లగొల్ల హేమా నవీన్ , నందిని , సుప్రియ, కరిష్మా, జెస్సికా, చందు, లిఖిత తదితరులు పేర్కొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి 5 లక్షల రూపాయల చెక్కు

విశాలాంధ్ర-చిల్లకూరు: వల్లిపేడు గ్రామ టీడీపీ కార్యకర్త పోలుబోయిన చిన్నయ్య ఇటీవల ఒక ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ బాబు తెలుగుదేశం పార్టీ తరపున మరణించిన కార్యకర్త చిన్నయ్య కుటుంబానికి 5 లక్షల రూపాయల నగదు మంజూరు చేయడం జరిగింది. శనివారం చిల్లకూరు జ్యోతి-వేర్‌బ్రిడ్జి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ 5 లక్షల చెక్ ను కుటుంబానికి అందచేసారు. వల్లిపేడు టీడీపీ నాయకులు ముప్పుకాల నందకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్, అజెంక్య డీవై పాటిల్ కీలక ఒప్పందం

విశాలాంధ్ర-తిరుపతి: ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్, అజెంక్య డీవై పాటిల్ హెల్త్‌కేర్ సంస్థలు ఒక వ్యూహాత్మక నిర్వహణ ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీని ద్వారా హైదరాబాద్‌లోని నిజాంపేటలో 800 పడకల అత్యాధునిక మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రిని కలిసి నిర్వహిస్తాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలకు తక్కువ ఖర్చుతో మంచి వైద్యం అందించడమే ఈ రెండు సంస్థల లక్ష్యం. ఈ కొత్త ఆసుపత్రిలో అత్యవసర చికిత్స, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వాటికి మంచి వైద్యం అందుబాటులో ఉంటుంది. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలకు వైద్యం కోసం వేరే చోటుకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. ఆసుపత్రి నిర్మాణాన్ని దశలవారీగా పూర్తి చేస్తారు. ఒక్కో దశ పూర్తయిన తర్వాత కొత్త సేవలను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్ చైర్మన్ దండు శివ రామ రాజు మాట్లాడుతూ.. అందరికీ మంచి వైద్యం అందించాలనే తన కల ఈ ఆసుపత్రితో నెరవేరుతుందని అన్నారు. అజెంక్య డీవై పాటిల్ హెల్త్‌కేర్ చైర్మన్ డాక్టర్ అజెంక్య పాటిల్ మాట్లాడుతూ.. ఈ ఒప్పందం వల్ల రెండు సంస్థల సేవలు విస్తరించి, హైదరాబాద్ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని చెప్పారు. ఈ ఒప్పందానికి యూకేలోని ఆప్టిమస్ ఇన్వెస్ట్‌మెంట్స్ అనే సంస్థ సలహాలు ఇచ్చింది. ఈ సంస్థకు చెందిన అభయ్ అహుజా ఈ భాగస్వామ్యం దేశంలోనే ఇతర ఆరోగ్య సంస్థలకు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. ఈ ఆసుపత్రి వల్ల హైదరాబాద్ వైద్య కేంద్రంగా మరింత బలోపేతం అవుతుంది. అలాగే, ప్రజలకు సరసమైన ధరల్లో, నమ్మకమైన వైద్య సేవలు అందుతాయి.

శాస్త్రీయ సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

విశాలాంధ్ర-పలమనేరు: శాస్త్రీయ సమాజ నిర్మాణమే జనవిజ్ఞాన వేదిక లక్ష్యం అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అన్నారు. జన విజ్ఞాన వేదిక చిత్తూరు జిల్లా మహాసభ ఈరోజు పలమనేరులోని సాయిమేధ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు దిగ్విజయంగా జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ "సోషల్ మీడియా ప్రభావంతో ప్రజలలో మూఢనమ్మకాలు, సూడో సైన్స్, అశాస్త్రీయ భావజాలం విపరీతంగా ప్రచారం అవుతోందని వీటిని అరికట్టి శాస్త్రీయ సమాజం నిర్మించాలంటే యువత చురుగ్గా జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మరొక ముఖ్య అతిథి రచయిత పలమనేరు బాలాజీ మాట్లాడుతూ వ్యక్తుల మధ్య సంబంధాలు అడుగంటు తున్నాయని అశాస్త్రీయత పెరిగిపోతుందని వీటిని అరికట్టి సమాజం మంచి మార్గంలో ప్రయాణించడానికి జన విజ్ఞాన వేదిక ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు. చిత్తూరు జిల్లా అధ్యక్షులు కరమల గిరిధరమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి బాల చైతన్య గత సంవత్సరపు కార్యక్రమాల రిపోర్టును చదివారు. సెప్టెంబర్ లో 13 14 తేదీలలో విజయనగరంలో జరుగనున్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర వార్షిక సమావేశం గోడపత్రికను రాష్ట్ర ఉపాధ్యక్షులు వైయస్ నాగేశ్వర్ ఆవిష్కరించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు మిఠాయి యుగంధర్ గ జనవిజ్ఞాన వేదిక కార్యక్రమాల గురించి వివరించారు. చిత్తూరు జిల్లా జన విజ్ఞాన వేదిక నూతన కార్యవర్గం ఎంపికైనదుపరి రాబోయే రెండు సంవత్సరాలకు చిత్తూరు జిల్లా జనవిజ్ఞాన వేదిక నూతన అధ్యక్షులుగా శ్రీ అరుణ శివప్రసాద్ , ప్రధాన కార్యదర్శిగా మిఠాయి యుగంధర్ బాబు, కోశాధికారిగా కర్మల గిరిధర్ మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మునిరత్నం, సుధాకర్, విజయ్ కుమార్, ఆనంద్ బెన్, సెల్వం, శ్యామల మేడం, రామలింగం ఇతరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

- ప్రోటోకాల్ పై మండిపడ్డ జడ్పిటిసి సభ్యులు
- పలు శాఖల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సభ్యులు
- వాడి వేడిగా సాగిన చిత్తూరుజడ్పీ మీటింగ్

విశాలాంధ్ర - చిత్తూరు: గ్రామీణ ప్రాంతాలకు కనీస సౌకర్యాలు కల్పనలో మండల స్థాయి అధికారులు వివక్ష చూపుతు న్నారని పలురు జడ్పిటిసిలు జిల్లా పరిషత్ సమావేశంలో మండిప డ్డారు. శనివారం చిత్తూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై వాడివేడిగా చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు జడ్పిటిసిలు మాట్లాడు తూ మండలాల్లో తమకు ఎలాంటి గౌరవం దక్కడం లేదని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని మండల స్థాయి అధికారు లకు తెలియజేస్తున్న స్పందించడం లేదన్నారు, అలాగే కనీసం ప్రోటోకాల్ కూడా పాటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ రిజర్వ్ నియోజకవర్గమైన సత్యవే దులో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని దీనిపైఅసెంబ్లీలో ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తానని, మా నియోజకవర్గంలో మంజూరైన రోడ్లను సైతం వేయకపోవడంతో గ్రామాలకు పోతే ప్రజలు మమ్మల్ని నిలదీస్తున్నట్లు చెప్పారు. తాగునీటికి సైతం నిధులు కేటాయించకపోవడం మనసును కలచివేస్తుంది జడ్పీ లో 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు పెట్టలేదు అంటూ గతంలో అధికారుల దృష్టికి తెచ్చిన ఫలితం లేదని వాపోయారు. పలువురు జడ్పిటిసిలు మాట్లాడుతూ ఇరిగేషన్ పంచాయతీరాజ్ వ్యవసాయ శాఖ తదితర శాఖల అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు . మండల స్థాయిలో ఈ శాఖకు సంబంధించి అధికారులు జడ్పిటిసిలు అంటే చులకన భావం చూస్తున్నట్లు ఆరోపించారు. వేరుశనగ విత్తనాలను అనేక మండలాల్లో అక్రమంగా అమ్ముకు న్నట్లు ఆరోపించారు. ఎమ్మెల్సీ సిపాయిసుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయడం లేదని తద్వారా పేదలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయి స్తున్నారని, అనేక ఆసుపత్రుల్లో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నట్లు ఫిర్యాదు అవుతున్నాయని దీనిపై సంబంధిత శాఖ తక్షణమే స్పందిం చాలన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమో హన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు తాగునీటి సౌకర్యం కల్పించే విషయంలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తు న్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇకపై ప్రోటోకాల్ అందరూ పాటించే విధంగా అధికా రులను ఆదేశిస్తామని అలాగే గ్రామీణ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జెసి విద్యాధరి, జడ్పీ సీఈఓ రవికుమార్ ,వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ రాజన్, పలువురు జడ్పిటిసిలు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా గౌతు లచ్చన్న జయంతి వేడుకలు

- రాష్ట్రవ్యాప్తంగా మొదటిసారి లచ్చన్న జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్, బీసీ సంక్షేమ సంఘ నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రైతు బాంధవ్యుడు, సర్దార్ అనే బిరుదుతో ప్రసిద్ధి చెందిన డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు శనివారం తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ... డాక్టర్ లచ్చన్న ఆంధ్రప్రదేశ్, విశాఖప ట్నం కు చెందిన ప్రముఖ రాజకీయ, స్వాతంత్ర్య సమరయోధుడని, ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేశారని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు మరువరానివని, ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తిదాయక జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.బీసీ సంక్షేమ సంఘ నాయకులు మాట్లా డుతూ.. సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా తొలిసారి గౌతు లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ తుమ్మల చంగయ్య, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి జ్యోత్స్న, జిల్లా ఐఅండ్‌పిఆర్ అధికారి గురుస్వామి శెట్టి, ఏవో రమేష్ బాబు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగరాజు, నాయకులు కిరణ్, వెంకట మణిబాబు, మనుశేఖర్, మల్లికార్జున, రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆర్ఐఎంసీలో 8వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

విశాలాంధ్ర - తిరుపతి: రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్ లో 2026 విద్యా సంవత్సరంలో ఎనిమిదో (8వ)తరగతి ప్రవేశానికై జాతీయ స్థాయి లో 07 డిసెంబర్ 2025న ప్రవేశ పరీక్ష నిర్వా హించబడునని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యాసంస్థల అధినేత డా. ఎన్.విశ్వనాథ్ రెడ్డి తెలియజేశారు. ఈ పరీక్షకు 02 జూలై 2013 నుండి 01 జనవరి 2015 మధ్య జన్మించిన విద్యార్థిని విద్యార్థులు అర్హులు అని, ప్రవేశ పరీక్ష విధానము, ధరకాస్తులు కొరకు మరిన్ని వివరాలకు 9399976999 / 8688888802/03 నెంబరులకు మరియు వరదరాజనగర్‌లోని విశ్వం సైనిక్ మరియు మిలిటరీ పోటీ పరీక్షల సమాచార కేంద్రంను సంప్రదించ వచ్చునని తెలిపారు.

శిల్పారామంలో అద్భుత నృత్య ప్రదర్శన

విశాలాంధ్ర -తిరుపతికలెక్టరేట్ : గోకులాష్టమి సందర్భంగా శిల్పారామంలో శనివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సర్ సివి. రామన్ డాన్స్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు అద్భుత నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ గురువులు ఆరవేటి ప్రభావతి (రిటైర్డ్ ప్రిన్సి పాల్, ఎస్వీ మ్యూజిక్ అండ్ డాన్స్ కాలేజ్), వై. ప్రభ, వి.కళ్యాణ్ శిష్య బృందం సమ న్వయం చేశారు. గజవదనబేదువే, స్వాగతం కృష్ణ, ముద్దుగారే యశోద, తిరువీధుల మెరసి, వనమాలి, గోవిందాబోలో హరి, రాధాకృష్ణ, ముకు ందా ముకుందా, రాధా కైసె, గోకుల కృష్ణ, కృష్ణ లీల కోలాటం వంటి గీతాలకు చిన్నారులు, యువ కళాకా రులు చేసిన నాట్య ప్రదర్శనలు హాజరైన వారిని విశేషం గా ఆకట్టుకున్నాయి. ప్రదర్శన అనంతరం పాల్గొన్న చిన్నారులకు శిల్పారామం ఏవో సూర్య తేజ, రాధాకృష్ణ, డాన్స్ అకాడమీ డైరెక్టర్ మూగి రాజేశ్వరి, చైర్మన్ డా. ఎం.వెంకట రమణలు కళాకారులకు జ్ఞాపికలను అందజేశారు.

తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి టీటీడీ తరఫున శ్రీవారి సారె

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : ఆడికృత్తిక పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు శనివారం శ్రీవారి సారె సమర్పిం చారు.ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో తిరుత్తణి ఆలయ చైర్మన్ శ్రీధర్, తమిళనాడు దేవాదయశాఖ జాయింట్ కమిషనర్ రమణి టీటీడీ చైర్మన్‌కు స్వాగతం పలికారు.తదుపరి మంగళవాయిద్యాల నడుమ చైర్మన్ బీ.ఆర్.నాయుడు టీటీడీ తరపున పట్టు వస్త్రాలను తిరుత్తణి దివ్య క్షేత్రంలో "తణికేసన్"గా పూజలందుకునే శ్రీ సుబ్ర హ్మణ్యస్వామివారికి సమర్పించారు. వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామివారి దర్శన అనంతరం ఆలయ అర్చకులు టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు ఆశీర్వచనం అందించి, పట్టువస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ టీటీడీ తరపున శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి శ్రీవారి పట్టువస్త్రాలను సమర్పిం చడం సంతోషంగా ఉందన్నారు. ఆడికృత్తిక పర్వదినం సందర్భంగా లక్షలాది మంది భక్తులు తిరుత్తణి చేరుకుంటున్నారని, భక్తులందరికీ స్వామివారి అనుగ్రహం లభించాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.

హరోం.. హర నినాదంతో హోరెత్తిన కార్వేటినగరం

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల కేంద్రంలోని స్కందపుష్కరిణీ సమీపంలోని కుమార్ గిరిపై వెలసి ఉన్న వల్లీ, దేవసేన సమేత శ్రీసుబ్రమణ్య స్వామి వార్షిక ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం భక్తి శ్రద్ధలతో కావళ్లతో వచ్చిన భక్తులు చేసిన హరోం హర నామస్మరణాలతో వీధులు హోరెత్తాయి. ఈ క్రమంలోభాగంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి వేల మంది మొక్కులు న్న భక్తులు పసుపు వస్త్రాలు దరించి, సుగంధ భరిత పుష్పమాలికలతో కావళ్లను అలంకరించి హరోం హర నామస్మరణాలతో స్కందపుష్కరిణీ వద్దకు చేరుకుని పవిత్ర స్నానమాచరించిన అనంతరం కుమార గిరిపై వెలసి ఉన్న వల్లీ, దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామివారిని దర్శించు కున్నారు. ఈ క్రమంలో భాగంగా ముత్తుమునస్వామిరెడ్డి, దేవారెడ్డి ఆధ్వర్యంలో 5వేల మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు. అదే విధంగా మునిప్రసాద్ 30 వేల లడ్డును భక్తులకు వితరణ చేశారు. కార్వేటినగరం యువత భక్తులకు మజ్జిగ, తాగునీరు అందుబాటులో ఉంచి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అలాగే స్వామివారిని దర్శించు కున్న భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో క్రిష్ణనాయక్, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

– సంబరాలతో అమ్మవారికి సారెసమర్పణస్కందపుష్కరిణి సమీపంలోని కుమారగిరిపై వెలసి ఉన్న వల్లీ, దేవసేన సమేత సుబ్ర మణ్యస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పద్మసరస్సు ఎస్టీ కాలనీ వాసులు 'అమ్మవారికి ప్రత్యేక వాయిద్యాల నడుమ, బాణసంచాలు పేల్చుకుంటూ సారెను గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ క్రమంలో భాగంగా ప్రత్యేక నృత్యాలు, కోలాటాలు చేపట్టడంతో పెద్ద ఎత్తున సంబరాలను తలపె ట్టాయి. తెప్పపై విహరించిన సుబ్రమణ్యస్వామి వార్షిక ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్కంధ పుష్కరిణీలో నిర్వహించిన తెప్పోత్సవంలో వల్లీ, దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామి వారు సుగంధ భరిత పుష్పమాలి కలు. విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన తెప్పపై ఆశీనులై విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. దీంతో భక్తులు తెప్పపై మిరియాలతో కూడిన ఉప్పును పుష్కరిణీలో చల్లి, కర్పూర నీరాజనాలు స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నగరి డీఎస్పీ సయ్యద్ అహ్మద్ అజీజ్, సీ.ఐ హను మంతప్ప, ముగ్గురు ఎస్.ఐలు పలువురు సిబ్బంది పర్యవేక్షించారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తిరుపతి, చిత్తూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, నగరి, నారాయణవనం, నాగలాపురం, వరదయ్యపాలెం, వాకాడు, చిట్టమూరు, పెళ్ళకూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, ఎర్రవారిపాలెం, ఐరాల, తవణంపల్లి, యాదమరి, శాంతిపురం, గుడిపల్లి.
వివరాలకు: 9490952134